# Dr. P. Murali Krishna Reddy appointed as Dravidian University-Public Relations Officer

## ద్రావిడ విశ్వవిద్యాలయ పిఆర్ఓగా డా.పి.మురళీకృష్ణారెడ్డి

తేది: 23.09.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పిఆర్ఓ)గా డా.పి.మురళీకృష్ణారెడ్డి నియమితులయ్యారు. వర్సిటీ వైస్-చాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి గారి ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారు ప్రచురణల కేంద్రంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డా.పి.మురళీకృష్ణారెడ్డికి పిఆర్ఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కావున గతంలో ద్రావిడ విశ్వవిద్యాలయం పిఆర్ఓగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న డా.ఎం.హరికృష్ణ సోమవారం డా.పి.మురళీకృష్ణారెడ్డికి పిఆర్ఓ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా డా.పి.మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ... నాపై నమ్మకంతో వర్సిటీ అధికారులు పిఆర్ఓ అదనపు బాధ్యతలను అప్పగించారని, ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ వర్సిటీ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

